నాగర్‌కర్నూల్‌లో ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

కల్వకుర్తి : ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే కశిరెడ్డి

అచ్చంపేట టౌన్ : బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

కొల్లాపూర్ : ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎస్సై వృషికేష్

త్యాగానికి ప్రతీక.. బక్రీద్

- ఈద్గాల వద్ద ప్రార్థనలు చేసిన ముస్లింలు
- పండుగ శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు
- బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు

నాగర్‌కర్నూల్, జూన్ 17 : జిల్లా కేంద్రంతోపాటు ఆయా మండలాల్లో సోమవారం ముస్లింలు బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు. జిల్లా కేంద్రంలోని శ్రీపురం రోడ్డులో ఉన్న ఈద్గా వద్ద ముస్లింలు నమాజ్ చేశారు. ఈసందర్భంగా జామియా నిజామియాకు చెందిన అలీం, జామియా మసీద్ ఖాతీబ్ హఫీజ్, షాకీర్ సిద్ధిఖీ, హఫీజ్ మహబూబ్ అలీలు బక్రీద్ ప్రాముఖ్యతను వివరించారు. బక్రీద్ అంటే త్యాగానికి ప్రతీక అని సూచించారు. ముస్లింలు, అల్లా భక్తులకు ప్రసాదించిన ఐదు అంశాల్లో హజ్ కూడా ప్రధానమైనదన్నారు. బక్రీద్ ప్రాముఖ్యతను గుర్తించుకొని ఆర్థిక స్తోమత ఉన్న ప్రతి ఒక్కరూ కుర్బానీ ఇవ్వాలని ఖురాన్ చెబుతుందన్నారు. మహ్మద్ ప్రవక్త చూపిన మార్గంలో అల్లాను స్మరించిన వారే ఆయ న కృపకు పాత్రులవుతారన్నారు. ఈద్ ఆల్ అజాహ ప్రత్యేక నమాజును జామియా నిజామియాకు చెందిన హఫీజ్ అన్వరుల్‌హక్ చదివించగా, జామె మసీద్ షాహీ ఇమామ్ అబ్దుల్‌హక్ ఖుద్బాతో పాటు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం వక్ఫ్ కాంప్లెక్స్ కార్యదర్శి అబ్దుల్లాఖాన్ మాట్లాడుతూ ఏర్పాట్లకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈద్గా వద్దకు ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి, అధికారులు, నాయకులు వెళ్లి ముస్లింలకు పండుగ కృతజ్ఞతలు తెలిపారు.

వెల్దండ, లింగాల మండలాల్లో..

వెల్దండ, జూన్ 17 : వెల్దండ, లింగాల మండలాల్లోని ఆయా గ్రామాల్లో ముస్లింలు బక్రీద్ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఈద్గాల వద్ద వారు ప్రత్యేక ప్రార్థనలు చేసి ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. లింగాలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఎస్సై జగన్మోహన్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

కల్వకుర్తిలో..

కల్వకుర్తి/కల్వకుర్తిరూరల్/వంగూరు, జూన్ 17 : కల్వకుర్తి పట్టణంలో సోమవారం బక్రీద్ పండుగ సందర్భంగా ఈద్గాల వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి, మా జీ మంత్రి చిత్తరంజన్‌దాస్‌తోపాటు పలువురు రాజకీ య నాయకులు ఈద్గాల వద్దకు చేరుకొని ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా కల్వకుర్తి మండలం మార్చాల, జీడిపల్లి, తోటపల్లి, ఎల్లికల్, ఎల్లికట్ట, రఘుపతిపేట, లింగసానిపల్లి, కుర్మిద్ద గ్రామాల్లో ముస్లింలు బక్రీద్ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. అదేవిధంగా వంగూరు మండలంలోని వివిధ గ్రామాల్లో బక్రీద్ వేడుకలను ముస్లింలు ఘనంగా జరుపుకొన్నారు. ఈద్గాల వద్దకు టీఆర్ఎస్, ఆయా పార్టీల నాయకులు చేరుకొని ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

అచ్చంపేట పట్టణంలో..

అచ్చంపేట టౌన్, జూన్ 17 : బక్రీద్ పండుగను అచ్చంపేట పట్టణంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈద్గా వద్ద ముస్లింలు ప్రార్థనలు చేసి ఒకరికొకరు ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. వేడుకల్లో ఎమ్మెల్యే వంశీ కృష్ణ పాల్గొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపా రు. కార్యక్రమంలో మసీదు కమిటీ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కోడేరులో..

కోడేరు, జూన్ 17 : మండలవ్యాప్తంగా ముస్లింలు ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమాల్లో మత గురువు ముస్తాక్, సుల్తాన్, మండల కోఆప్షన్ సభ్యులు ఎండీ అబ్దుల్‌కరీం, నయీం, యాహియాఖాన్, షఫీ తదితరులు పాల్గొన్నారు.

అమ్రాబాద్, బిజినేపల్లి మండలాల్లో..

అమ్రాబాద్, జూన్ 17 : అమ్రాబాద్, పదర ఉమ్మడి మండలాల్లోని ముస్లింలు బక్రీద్ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. మసీదులు, ఈద్గాల వద్ద ప్రార్థనలు చేశారు. అలాగే బిజినేపల్లి మండలంలోని ఆయా గ్రామాల్లో ముస్లింలు బక్రీద్ పండుగను జరుపుకొన్నారు. ఈ సందర్భంగా పలు పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు ముస్లింలకు ఈద్గాల వద్దకు వెళ్లి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

తాడూరు మండలంలో..

తాడూరు, జూన్ 17 : మండలంలోని ఆయా గ్రామాల్లో బక్రీద్ వేడుకలను ముస్లింలు ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఈద్గాల వద్దకు వివిధ రాజకీయ పార్టీల నాయకులు వెళ్లి ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

బల్మూరులో..

బల్మూరు, జూన్ 17 : మండలకేంద్రంలోని జామామసీదు వద్ద ముస్లింలు ప్రార్థనలు చేశారు. అనంతరం అక్కడి నుంచి ర్యాలీగా ఈద్గాల వద్దకు వెళ్లి నమాజ్ చేశారు. ఈ సందర్భంగా వారికి వివిధ పార్టీల నాయకులు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

కొల్లాపూర్ మండలంలో..

కొల్లాపూర్, జూన్ 17: భిన్నత్వంలో ఏకత్వం మన సంప్రదాయమని కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి జగదీశ్వర్‌రావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో బక్రీద్ పండుగను ఘనంగా నిర్వహించారు. కొల్లాపూర్‌లోని ఖాదర్‌పాషా దర్గా వద్ద నిర్వహించిన పార్థనల్లో పలు పార్టీల నాయకులు పాల్గొని ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకలు ఉన్నారు.

పెద్దకొత్తపల్లి మండలంలో..

పెద్దకొత్తపల్లి, జూన్ 17: మండలంలోని యాపట్ల, పెద్దకారుపాముల, మరికల్, ముష్టిపల్లి, చంద్రకల్, పెద్దకొత్తపల్లి, సాతాపూర్ గ్రామాల్లో బక్రీద్ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈద్గాల వద్ద ముస్లింలకు ఎంపీపీ ప్రతాప్‌గౌడ్, జెడ్పీటీసీ గౌరమ్మ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గణేశ్‌రావు తదితరులు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమాల్లో నాయకులు ఎండీ నిరంజన్, సలీం, బాలహుస్సేన్, జహంగీర్, సాధిక్ తదితరులున్నారు.

తిమ్మాజిపేట మండలంలో..

తిమ్మాజిపేట, జూన్ 17 : మండలంలోని ముస్లింలు సోమవారం ఉదయం మసీదుల్లో, అనంతరం ఈద్గాల వద్ద ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. మండల కేంద్రంలో పలువురు నాయకులు ఈద్గా వద్దకు వెళ్లి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

తిమ్మాజిపేట : ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

వెల్దండ : కొట్రలో ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

పాపగల్‌లోని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

కోడేరులో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

వంగూరు : నర్సంపల్లిలో ఈద్ ముబారక్ చెబుతున్న బీఆర్ఎస్ నేత చాంద్‌పాషా

రేపు వేలంపాట

బిజినేపల్లి, జూన్ 17: మండలంలోని పాలెం వేంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం వేలం నిర్వహించనున్నట్లు ఈవో రంగారావు సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. పాలెంలోని ఆలయం వద్ద కొబ్బరికాయల విక్రయం, తలనీలాల సేకరణ, కల్యాణమండపం నిర్వహణ, కొబ్బరిచిప్పల సేకరణకు సంబంధించి వేలం నిర్వహిస్తామన్నారు. వేలంలో పాల్గొనేవారు డిపాజిట్ చెల్లించాలన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా..

- మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

కొల్లాపూర్‌లో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

కొల్లాపూర్, జూన్ 17 : కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. సోమవారం నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో నిర్వహించిన పలు కార్యక్రమాల్లో బీరం పాల్గొని మాట్లాడారు. అధికార పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ కక్ష సాధింపు చర్యలు మానుకొని అభివృద్ధికి పాటుపడాలని హితవు పలికారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన పనులను కొనసాగించాలన్నారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

వెల్దండ, జూన్ 17 : మండల కేంద్రానికి చెందిన బైక్ మెకానిక్ నార్లకంటి పాండు గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని కుప్పగండ్ల గ్రామ సగర సంఘం ఆధ్వర్యంలో పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి రూ.10వేలు నగదు అందజేశారు. నార్లకంటి సత్యం రూ.5వేలు, వావిలాల గజ్జెలయ్య రూ.3వేలు నగదు అందజేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామన్నారు. పరామర్శించిన వారిలో సంఘం నాయకులు నారాయణ, శ్రీనివాస్, రాజు, వెంకట్, రాఘవేందర్, జంగయ్య ఉన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న సగర సంఘం నాయకులు

కమనీయం.. రంగనాథుడి కల్యాణం

నాగర్‌కర్నూల్/నాగర్‌కర్నూల్ టౌన్, జూన్ 17: మండలంలోని శ్రీపురంలో వెలసిన శ్రీరంగనాథస్వామి ఆలయం సోమవారం గోవింద నామస్మరణతో మార్మోగింది. వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీభూనీలా సమేత రంగనాథ స్వామి తిరుకల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా స్వామివారికి ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి పూజలు నిర్వహించి మాట్లాడారు. 500 ఏండ్ల చరిత్ర కలిగిన ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఆలయ ఆవరణలో నిర్మించతలపెట్టిన కల్యాణ మండపం కోసం తన బడ్జెట్ నుంచి రూ.10లక్షల నిధులు కేటాయిస్తానని చెప్పారు. అదేవిధంగా దేవాదాయ శాఖ ద్వారా గతంలోనే గాలిగోపురం నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారని, నిధుల మంజూరుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కాగా ఆలయంలో మహిళా భక్తులు కోలాటం, నృత్యాలతో సందడి చేశారు. సాయంత్రం మాడవీధుల్లో రథోత్సవాన్ని శోభాయమానంగా నిర్వహించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రం సమీపంలోని కొల్లాపూర్ చౌరస్తా వద్ద ఉన్న లక్ష్మీనర్సింహస్వామి ఆలయ వార్షికోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామివారికి కల్యాణోత్సవం జరిపించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం పంచామృత అభిషేకం, పూర్వహారతి, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. వ్యవస్థాపక ధర్మకర్త విజయలక్ష్మి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో అచ్చంపేట జూనియర్ సివిల్ జడ్జి విజయ్ ఉపాధ్యాయ, నాగర్‌కర్నూల్ మున్సిపల్ చైర్‌పర్సన్ కల్పనాభాస్కర్‌గౌడ్, సింగిల్‌విండో చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, సీఐ కనకయ్యగౌడ్, ఆలయ ధర్మకర్త రంగాచార్యులు, కమిటీ చైర్మన్ రామకృష్ణారెడ్డి, నర్సింహారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, చంద్రనారాయణ, నిరంజన్, ప్రసాద్, గోపీనాథ్, మాధవరెడ్డి పాల్గొన్నారు.

శ్రీపురంలో స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న పండితులు

కరపత్రాల ఆవిష్కరణ

అచ్చంపేట టౌన్, జూన్ 17 : అచ్చంపేట పట్టణంలో 12వ ఆర్యవైశ్య వివాహ పరిచయవేదిక కరపత్రాలను ఆవిష్కరించినట్లు ఆవోపా అధ్యక్షుడు సత్యనారాయణ తెలిపారు. సోమవారం పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి చైర్మన్ కొండూరి రాజయ్య, అధ్యక్షుడు కంది శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. 12వ ఆర్యవైశ్య వధూవరుల వివాహ పరిచయ వేదిక జూలై 21వ తేదీన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాల్గొనదలచిన అబ్బాయిలు ఆన్‌లైన్‌లో రూ.500, అమ్మాయిలైతే ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రతినిధులు చంద్రకుమార్, ఆవోపా ప్రధాన కార్యదర్శి గణేశ్, కోశాధికారి వెంకట్‌రాజ్, ఉపాధ్యక్షులు శంకర్, జిల్లా బాధ్యులు ఉమామహేశ్, పరమేశ్వర ప్రసాద్, ఆ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఆవోపా ప్రతినిధులు

రక్తస్రావంతో చెంచు మహిళ మృతి

లింగాల, జూన్ 17 : అధిక రక్తస్రావంతో చెంచు మహిళ మృతి చెందిన ఘటన మండలంలోని ఈర్లపెంటలో చోటుచేసుకున్నది. స్థానికుల కథనం మేరకు.. మండలంలోని ఈర్లపెంటకు చెందిన నిమ్మల గురువమ్మ(35) నాలుగు నెలల కిందట ఆడబిడ్డకు జన్మనిచ్చింది. అప్పటి నుంచి తల్లీబిడ్డలు రక్తహీనతతో బాధపడుతున్నారు. ఈక్రమంలో శనివారం అర్ధరాత్రి మహిళకు రక్తస్రావం అధికం కావడంతో ప్రైవేట్ ఆటోలో అమ్రాబాద్ మండలం మన్ననూర్‌లో ఆర్డీటీ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైద్య కేంద్రానికి తరలించారు. ఆదివారం సెలవు దినమైనప్పటికీ వైద్యులు గురువమ్మను పరిశీలించి పరిస్థితి విషమంగా ఉందని ప్రభుత్వ దవాఖానకు తరలించాలని సూచించారు. ఆ సమయంలో ఎక్కడి వెళ్లలేని చెంచుల విజ్ఞప్తి మేరకు డాక్టర్లు వైద్యం అందించే ప్రయత్నం చేస్తుండగా ఆదివారం తెల్లవారుజామున మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. కాగా మృతురాలికి గతంలో ఇద్దరు మగపిల్లలు జన్మించి రక్తహీనతతో మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. తల్లి మృతి చెందడంతో చిన్నారి ఏడుస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టించింది. కాగా చిన్నారికి వైద్య పరీక్షలు చేయించి కాపాడాలని గిరిజనులు కోరుతున్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరికి గాయాలు

కల్వకుర్తి రూరల్, జూన్17 : కల్వకుర్తి మండలం మార్చాల సత్యసాయినగర్ (కాటన్ మిల్లు) సమీపంలో సోమవారం జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరికి తీవ్ర గాయాలైన ఘటన చోటు చేసుకున్నది. స్థానికుల కథనం మేరకు కల్వకుర్తి పట్టణం గాంధీనగర్ కాలనీకి చెందిన వేణుకుమారుడు తరుణ్ బైక్‌పై కాటన్ మిల్లు వైపు వెళ్తుండగా వెనుక నుంచి అతి వేగంగా వచ్చిన డీసీఎం బైక్‌ను ఢీకొట్టడంతో తరుణ్‌కు తీవ్ర గాయాలు కాగా అతడికి కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స నిర్వహించి మెరుగైన వైద్య కోసం హైదరాబాద్‌కు తరలించారు. అదేవిధంగా కాటన్ మిల్లు సమీపంలో జరిగిన మరో రోడ్డు ప్రమాదంలో తలకొండపల్లి మండలం వెంకట్రావుపేటకు చెందిన సత్యనారాయణ కల్వకుర్తి వచ్చి తిరిగి వెళ్తుండగా ప్రమాదవశాత్తు లారీ ఢీకొన్న ప్రమాదంలో అతడికి గాయాలవడంతో అతడిని కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

అచ్చంపేట, జూన్ 17 : పట్టణంలోని ఆదర్శనగర్‌లో మాల మహానాడు భవనం వద్ద మాల ఉద్యోగుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక అధ్యక్షుడు ఆంజనేయులు మాట్లాడుతూ వానకాలం ప్రారంభమైన నేపథ్యంలో ఖాళీ ప్రదేశాల్లో ప్రతిఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. చెట్ల వల్లనే వాతావరణం సమతుల్యతం అవుతుందన్నారు. సకాలంలో వర్షాలు కురవడంతో భూగర్భజలాలు పెరుగుతాయని, పంటలు బాగా పండుతాయన్నారు. కార్యక్రమంలో ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి రవీందర్, ఉపాధ్యక్షుడు సైదులు, గౌరవ సలహాదారులు భీమయ్య, శ్రీనివాసులు, మాల మహానాడు అచ్చంపేట డివిజన్ అధ్యక్షుడు బాలస్వామి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న ఉద్యోగులు

శిశుమందిర్‌లో గాయత్రీ హోమం

అచ్చంపేట టౌన్, జూన్ 17 : అచ్చంపేటలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్‌లో సోమవారం గాయత్రీ హోమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ బంధం బాలనారాయణ పూజల్లో పాల్గొని అనంతరం మాట్లాడారు. శిశుమందిర్ పాఠశాలలు నైతిక, ఆధ్యాత్మిక, దేశభక్తి, క్రమశిక్షణకు మారుపేరుగా నిలుస్తున్నాయన్నారు. స్కూల్స్ పునఃప్రారంభం సందర్భంగా పాఠశాల ఆవరణలో గాయత్రీ యజ్ఞం, పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ సభ్యులు శివశంకర్, బాలరాజు, సుధాకరయ్య, ప్రభాకర్‌రెడ్డి, వెంకటేశ్, భాస్కర్, ఆనంద్, మాధవి, పాండురంగం, నందకిశోర్, ఉమారాణి, ఇందిరమ్మ, క్రాంతికుమార్, లావణ్య, స్వప్న, ఉదయకుమారి, మాధవి, సరిత, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సమ్మేళనంలో పాల్గొన్న 2010-11 బ్యాచ్ విద్యార్థులు

అ'పూర్వ' సమ్మేళనం

నాగర్‌కర్నూల్ టౌన్, జూన్ 17 : జిల్లా కేంద్రంలోని ఎస్ఎల్ఎన్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం శ్రీవాణి విద్యాలయానికి చెందిన 2010-11 బ్యాచ్ విద్యార్థులు గెట్ టు గెదర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి ఉపాధ్యాయులను విద్యార్థులు శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. తామంతా సమైక్యంగా ఉంటూ ప్రతిభ ఉన్న పేద విద్యార్థులను చదువులో ప్రోత్సహించాలని, సామాజిక సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకోవాలని నిర్ణయించుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ప్రేమ్‌కుమార్, మోహన్‌రెడ్డి, ఉపాధ్యాయులు యాదగిరి, జహీందర్‌రెడ్డి, అరుణ్‌కుమార్, శివ తదితరులు పాల్గొన్నారు.

పత్రిక ప్రకటన

తేది : 17-06-2024
ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయడం ఏమనగా, నా Plaintiffs అగు గుడ్ల నర్స బాలమ్మ మరియు ఇతరులు O.S.No.265 of 2018, సివిల్‌దావా వేసినారు. Defendent No.2, చాకలి సురేఖ తండ్రి కీ॥శే॥ చాకలి బాలయ్య, నివాసం చర్ల తిర్మాలాపురం, ప్రస్తుత నివాసం పాలెం గ్రామం, బిజినేపల్లి మండలం, నాగర్‌కర్నూల్ జిల్లా గారు తేది : 27-06-2024 రోజు మహారాజశ్రీ 1st Add. Junior Civil Judge, నాగర్‌కర్నూల్ గారి కోర్టులో హాజరు కావలెను అని కోర్టు ఆర్డర్ చేసినది. హాజరు కానిచో Ex.Party గా పరిగణించబడును.
కోర్టు వారి అనుమతితో..
BONASI RAMCHANDRAIAH
Advocate,
Off.H.No.3-104, Uyyalawada,
Nagarkurnool town & Dist., T.S.,
Cell: 8074147825, 9000366078

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఉద్యోగ అవకాశం

★NBFC కంపెనికి నందు పని చేయుటకు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్ కావలెను. జీతం 15K నుండి 20K వరకు ఇవ్వబడును. సం.ప్ర. 8660148086, 9590125555.
NT-MBNR

EDUCATION

★రెగ్యులర్ & డిస్టెన్స్ అడ్మిషన్స్: డిగ్రీ, PG, B.Tech., Diploma, D-ఫార్మసీ, B-ఫార్మసీ, D.Ed., B.Ed., B.P.Ed., MBA, MCA, B.Sc (Agri), B.Sc (నర్సింగ్), GNM. *4 నెలల్లో పరీక్షలు. 8866977112, 339.
NT-333727

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794